అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
సోమవారం 10, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :03 | పేజీలు :05

## 18 మంది 23 నామినేషన్లు

- నల్గొండ టీచర్ ఎమ్మెల్సీకి పోటాపోటీ
- నేటితో ముగిసిన నామినేషన్ల పర్వం.. రేపు పరిశీలన
- ఈనెల 27న పోలింగ్.. మార్చి 3న రిజల్ట్స్
- ఎన్నికలకు దూరంగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్..

05

## పాలకుర్తి జాతరకు విస్తృత ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బందులు కలగొద్దు
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

05

# ఈ ఇంజినీర్లు మహా ముదుర్లు

### పీఆర్, ఇరిగేషన్, ఆర్అండ్ బీలో లంచావతారులు

02

అవినీతి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపిస్తోంది. లంచావతారుల భరతం పడుతూ ఆటక ట్టిస్తోంది. ఇటీవల వరుస సోదాలు, ఆకస్మిక దాడులతో అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. ముఖ్యంగా ఇటీవల పంచాయతీరాజ్, నీటిపారుదల, ఆర్ అండ్ బీలో ఇంజినీర్లు వరుసగా ఏసీబీ వలకు చిక్కుతుండటం చర్చనీయాంశం అవుతోంది. గత ఆరునెలల్లో పది మంది పట్టుబడగా తాజాగా.. వరంగల్ జిల్లాలో మరో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. సంగెం మండలం కుంటపల్లి స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఈ రమేష్ ఇంటి నిర్మాణ అనుమతి కోసం రూ. 10 వేలు తీసుకుంటూ దొరికిపోయారు. ఇదిలా ఉంటే అక్రమాస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో రెండు రోజుల కింద డీటీసీ ఇళ్లల్లో దాడులు నిర్వహించి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే. – అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- ఏసీబీ వలకు చిక్కుతున్న అవినీతి చేపలు
- ఆరు నెలల్లో పది మంది పట్టివేత
- తాజాగా వరంగల్ జిల్లాలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్..
- సంగెం మండలం కుంటపల్లి స్పెషల్ ఆఫీసర్‌గా విధులు
- ఇంటి నిర్మాణ అనుమతి కోసం రూ. 80 వేలు డిమాండ్
- రెండు రోజుల కింద అక్రమాస్తుల కేసులో అరెస్టయిన డీటీసీ..
- కలకలం రేపుతున్న అవినీతి నిరోధక శాఖ రైడ్స్..



# ఆమ్దానిపై అందరి నజర్!

తాజా పరిణామాలతో రవాణా శాఖలో కలకలం

- సంచలనం రేపిన డీటీసీ అరెస్టు, డీటీఓ సస్పెన్షన్
- ఈ నేపథ్యంలో తెరపైకి రూపాలపల్లి ఆమ్దాని వ్యవహారం
- ఆఫీసు, లారీల ఓనర్ల నుంచి కలెక్షన్ల దందాపై నిఘా విభాగాల ఆరా

04





అవినీతిలో బ్రేకులు లేకుండా దూసుకెళ్తున్న రవాణా శాఖలో ఇటీవలికాలంగా చోటు చేసుకున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాజాగా జరిగిన ఘటనలు శాఖలో కలకలం సృష్టించాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడనే ఆరోపణలతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కొద్ది రోజుల క్రితం వరంగల్ డిప్యూటీ కమిషనర్ ట్రాన్స్ పోర్ట్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లలో ఏకకాలంలో పిల్లలు సోదాలు జరపటం, ఆదాయానికి మించి ఆయన ఆస్తులు కలిగి ఉండటాన్ని గుర్తించటం, పుప్పాలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్న కేసులో రవాణా శాఖలో ఒక డీటీసీ స్థాయి అధికారి అరెస్టు కావటం, రిమాండ్ కు వెళ్ళటం సంచలనం కలిగించింది. ఇదే సమయంలో రవాణా శాఖ వరంగల్ జిల్లా అధికారి (డీటీఓ)గా పనిచేసిన గంధం లక్ష్మిపై రెండు రోజుల క్రితం సస్పెన్షన్ వేటుపడింది. పలు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె సస్పెన్షన్ కు గురికావడం శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. – అక్షరదర్బార్, వరంగల్

# సర్కార్ వడ్లు సేల్!

- ఓ రైస్ మిలు యజమాని నిర్వాకం
- సుమారు రూ.50 లక్షల ధాన్యం అమ్మకం
- టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో వెల్లడి
- బయటపడిన స్థానిక సివిల్ సప్లై అధికారుల తీరు
- జిల్లా కలెక్టర్ సీరియస్

03



# నాణ్యతలో రాజీపడొద్దు

- ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను సుందరంగా నిర్మించాలి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

03



సోమవారం
10.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక


లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏఈ రమేష్


వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ అధికారులు

# ఈ ఇంజినీర్లు మహా ముదుర్లు

## పీఆర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీలో లంచావతారులు

- ఏసీబీ వలకు చిక్కుతున్న అవినీతి చేపలు
- ఆరు నెలల్లో పది మంది పట్టివేత
- తాజాగా వరంగల్ జిల్లాలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్..
- సంగెం మండలం కుంటపల్లి స్పెషల్ ఆఫీసర్‌గా విధులు
- ఇంటి నిర్మాణ అనుమతి కోసం రూ. 80 వేలు డిమాండ్
- రెండు రోజుల కింద అక్రమాస్తుల కేసులో అరెస్టయిన డీటీసీ..
- కలకలం రేపుతున్న అవినీతి నిరోధక శాఖ రైడ్స్..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: అవినీతి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపిస్తోంది. లంచావతారుల భరతం పడుతూ ఆటకట్టిస్తోంది. ఇటీవల వరుస సోదాలు, ఆకస్మిక దాడులతో అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. ముఖ్యంగా ఇటీవల పంచాయతీరాజ్, నీటి పారుదల, ఆర్ అండ్ బీలో ఇంజినీర్లు వరుసగా ఏసీబీ వలకు చిక్కుతుండటం చర్చనీయాంశం అవుతోంది. గత ఆరునెలల్లో పది మంది పట్టుబడగా తాజాగా.. వరంగల్ జిల్లాలో మరో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. సంగెం మండలం కుంటపల్లి స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఈ రమేష్ ఇంటి నిర్మాణ అనుమతి కోసం రూ. 10 వేలు తీసుకుంటూ దొరికిపోయారు. ఇదిలా ఉంటే అక్రమాస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో రెండు రోజుల కింద డీటీసీ ఇళ్లల్లో దాడులు నిర్వహించి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే.

### ఇంటి నిర్మాణ అనుమతి కోసం..

ఇంటి నిర్మాణ అనుమతి కోసం లంచం తీసుకుంటూ పంచాయతీరాజ్ ఏఈ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... వరంగల్ జిల్లా సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణ అనుమతి కోసం మండలానికి చెందిన పీఆర్ ఏఈ రమేష్‌ను కలిశాడు. అందుకు ఏఈ రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. చేసేదేమీ లేక సదరు బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచన మేరకు సోమవారం హనుమకొండ సుబేదారిలో బాధితుడి నుంచి రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### వరుస ఘటనలు..

- గతేడు నవంబర్ 28న వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజినీర్ ఏఈ కార్తీక్ రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కాంట్రాక్ట్ బిల్లులు ఫైల్ క్లియరెన్స్ కోసం ఓ మాజీ సర్పంచ్‌ను డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. హన్మకొండలోని ఓ హోటల్ వద్ద రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏఈ కార్తీక్ ఏసీబీ అధికారులకు చిక్కాడు.
- నవంబర్ 30న హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖలో ఏఈఈ నిఖేష్‌కుమార్ నివాసాల్లో ఏసీబీ దాడులు చేయగా అక్రమ దందా వ్యవహారం తవ్వేకొద్ది బయటకొచ్చింది. అధికారుల ప్రాథమిక విచారణలో రోజుకు తక్కువలో తక్కువ రూ.2 లక్షలకుపైగా సంపాదించినట్లు గుర్తించారు. ఉద్యోగంలో చేరిన అనతి కాలంలోనే అక్రమార్జనకు అలవాటు పడిన నిఖేశ్ కుమార్‌తోపాటు సన్నిహితుల ఇళ్లపై ఏసీబీ బృందాలు చేసిన దాడిలో బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకుపైగా ఆస్తులు గుర్తించారు.
- జనవరి 27న మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాల్లకల్ సర్కిల్‌కు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్ సీహెచ్ కృష్ణ ఒక ఫిర్యాదుదారుడి నుండి రూ. 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. 63 KVA ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ సరఫరాను సులభతరం చేయడానికి బదులుగా లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.
- సెప్టెంబర్ 27న జనగామ జిల్లాలో ఆర్ అండ్ బీ ఈఈ హుస్సేన్‌తోపాటు టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్ ఏసీబీకి పట్టుబడ్డారు. పెట్రోల్ బంక్ ఎన్ఓసీ కోసం అధికారులు డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రమించాడు. రూ. 14 వేలు లంచం తీసుకుంటుండగా జనగామ కలెక్టరేట్లోని ఈఈ ఛాంబర్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
- గత ఆగస్టు 31న జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ విద్యుత్ శాఖలో డివిజనల్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న మాలోత్ హుస్సేన్ నాయక్ రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.
- గత ఆగస్టు 9న మంచిర్యాల జిల్లా చెన్నూరు ఇరిగేషన్ ఏఈ చేతన్ రూ.5 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. కాంటాక్టు పనికి సంబంధించిన డిపాజిట్ మొత్తం రూ.79వేలు విడుదల చేసేందుకు కాంట్రాక్టర్ ను రూ.5 వేలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.
- గత నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నర్సింగరావు రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.
- గత అక్టోబర్ 29న రాజేంద్రనగర్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకోబ అవినీతి నిరోధక శాఖకు చిక్కాడు. బిల్లు కోసం కాంట్రాక్టర్‌ను రూ. 50 వేలు డిమాండ్ చేశాడు.
- గత మే 31న హైదరాబాద్ నాంపల్లి రెడ్‌హిల్స్‌లోని రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ పర్యవేక్షక ఇంజినీర్ కార్యాలయంలో నలుగురు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న బన్సీలాల్‌తోపాటు మరో ఇద్దరు అసిస్టెంట్ ఇంజినీర్లు కార్తీక్, నికేశ్‌తో పాటు లంచం తీసుకుంటుండగా మరో కీలక అధికారిని ఏసీబీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది.

## కరాటే పోటీల్లో ఆదర్శవాణి విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, దుగ్గొండి : ఈనెల 9న నర్సంపేటలో జరిగిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 షూటోకాన్ జపాన్ కరాటే పోటీల్లో ఆదర్శవాణి విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో చైర్మన్ నాగనబోయిన రవి 11 మంది గోల్డ్ మెడల్స్, ఐదుగురు సిల్వర్ మెడల్స్, ముగ్గురు బ్రౌన్ మెడిల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు కరాటే నేర్చుకోవాలని, సెల్ఫ్ డిఫెన్స్ లైఫ్ లో ఎక్కడైనా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి గారు ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్ మణికంఠ ప్రిన్సిపాల్ స్రవంతి కరాటే మాస్టర్ దుద్దే కుమారస్వామి పాల్గొన్నారు


విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రవి, బిక్షపతి


లింగ్యాను సన్మానిస్తున్న భీమా నాయక్

## ఇస్లావత్ లింగ్యాకు సన్మానం

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం మండలం చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ లింగ్యాను మాజీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు,బిఆర్ఎస్ మండల నాయకులు ధారావత్ బీమా నాయక్ సోమవారం నాడు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ.. చంద్రు తండా గ్రామంలో బాటల భైరవ దేవాలయాన్ని తన సొంత ఖర్చులతో నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన లింగ్యా గుడిని నిర్మించడంతోపాటు మరెన్నో సామాజిక సేవలు చేయాలని అభినందించారు. కార్యక్రమంలో భాస్కర్,శ్రీను,ఇస్లావత్ శ్రీను,వినోద్,లాల్ సింగ్,శంకర్,ప్రసాద్,రాంబాబు,దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## తాడిచెర్లలో క్షుద్ర పూజల కలకలం

అక్షర దర్బార్, మల్హర్ : భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం తాడిచర్ల క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దమ్మ గుడి నుండి తోళ్లపాయ, బిసి కాలనీ కి వెళ్ళే మూడు దారుల (సుంకరి లస్మయ్య మామిడి తోట)దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి క్షుద్రపూజలు నిర్వహించడం కలకలం రేపుతోంది. ఘటన స్థలంలో నిమ్మకాయలు, పసుపు ,కుంకుమతో పాటు గొర్రె పిల్ల ను బలిచ్చిన ఆనవాళ్లు ఉండటంతో మండల ప్రజలతో పాటు , ఆ రహదారి వెంట వెళ్ళే ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు.

## ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ నేరుగా స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకున్నారు.



# సర్కార్ వడ్లు సేల్!

- ఓ రైస్ మిల్లు యజమాని నిర్వాకం
- సుమారు రూ.50 లక్షల ధాన్యం అమ్మకం
- టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో వెల్లడి
- బయటపడిన స్థానిక సివిల్ సప్లయ్ అధికారుల తీరు
- జిల్లా కలెక్టర్ సీరియస్

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ జిల్లాలోని ఓ రైస్ మిల్లు యజమాని ప్రభుత్వ ధాన్యాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నట్లు తెలిసింది. సివిల్ సప్లైలోని టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో ఇది వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. దీంతో స్థానిక సివిల్ సప్లై అధికారుల పనితీరు మరోసారి బయటపడింది. వివరాల్లోకి వెళితే.. సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గల రైస్ మిల్లుల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వం ఆయా రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. ఈ క్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మాదన్నపేట రోడ్డులో గల తిరుమల ట్రేడర్స్ రైస్ మిల్లులో ప్రభుత్వ ధాన్యం నిల్వలు లేవని తేలినట్లు సమాచారం. ఈ రైస్ మిల్లు యజమానికి ప్రభుత్వం కేటాయించిన గత రబీ ధాన్యం నిల్వల్లో సుమారు రూ.50 లక్షల విలువచేసే దాదాపు 2200కు పైగా క్వింటాళ్ల ధాన్యం లేదని టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో బయటపడినట్లు తెలిసింది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం నిల్వలకు బదులు ఇతర ధాన్యం నిల్వలు కూడా ఈ రైస్ మిల్లులో ఉండటాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ప్రభుత్వ ధాన్యం లేకపోవడంతో మార్కెట్ కు తరలించి అమ్మినట్లుగా భావిస్తున్న అధికారులు సదరు రైస్ మిల్లు యజమానికి నోటీసు ఇచ్చినట్లు తెలిసింది. తనిఖీల్లో తమ దృష్టికి వచ్చిన అంశాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తాజాగా సోమవారం సివిల్ సప్లై అధికారులు ఈ రైస్ మిల్లులో ఉన్న ధాన్యం నిలువలను మరో రైస్ మిల్లుకు షిఫ్ట్ చేసినట్లు సమాచారం. ముఖ్యంగా రైస్ మిల్లులో ప్రభుత్వ ధాన్యం నిల్వలు లేకపోవడంతో వీటికి కస్టోడియన్ గా ఉండాల్సిన స్థానిక సివిల్ సప్లై అధికారుల పనితీరుపై తాజా పరిణామాలతో సర్వత్రా చర్చ జరుగుతుంది. అంతేకాదు టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో మరికొన్ని అక్రమాలు కూడా అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. పౌరసరఫరాల సంస్థ నిల్వలు కలిగిన గోదాముల్లో బియ్యం నిల్వలను కూడా సోమవారం ఉన్నతాధికారులు పరిశీలించినట్లు తెలిసింది. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్ సత్య శారద సీరియస్ గా ఉన్నట్లు సమాచారం.

# 13 సెల్ ఫోన్లు రికవరీ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను తక్కువ సమయంలో భూపాలపల్లి పోలీసులు రికవరీ చేసి సోమవారం బాధితులకు అప్పగించారు. వివిధ సమయాల్లో బాధితుల సెల్ ఫోన్ లు మిస్సవ్వగా, అట్టి వివరాలు CEIR PORTAL ద్వారా సెల్ ఫోన్ నెంబర్ ను www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరిచి 13 మంది ఫోన్లు రికవరీ చేసి భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్ అందజేశారు.





# పది రోజుల్లో నిరూపించుకోండి

- రామప్ప కాలనీలో తాళాలు వేసిన 63 క్వార్టర్లకు నోటీసులు
- 315 క్వార్టర్లను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులు
- చర్యలకు ఉపక్రమించిన సింగరేణి యాజమాన్యం
- ఇప్పటికే క్వార్టర్స్ కు విద్యుత్, నీటి సరఫరా నిలిపివేత



నోటీసులందిస్తున్న సిబ్బంది


డోర్ లాక్ నోటిస్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పది రోజుల్లో సంస్థ మీకు కేటాయించిన క్వార్టర్ లో మీరే ఉంటున్నట్లు నిరూపించుకోండి లేని పక్షంలో సంస్థాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తాళాలు వేసి ఉన్న క్వార్టర్స్ కు సింగరేణి యాజమాన్యం సోమవారం నోటీసులను అంటించింది.

## 315 క్వార్టర్స్ ను అద్దెకిచ్చిన ఉద్యోగులు

భూపాలపల్లి ఏరియాలోని ఒక్క రామప్ప కాలనీలోనే సింగరేణి ఉద్యోగులకు సంస్థ 938 సింగరేణి క్వార్టర్స్ ను కేటాయించగా, ఇందులో 315 మంది సింగరేణి ఉద్యోగులు తమ క్వార్టర్స్ ను తోటి ఉద్యోగులకు, సింగరేణి యేతరులకు అద్దెకు ఇచ్చారు. 560 మంది ఉద్యోగులు కేటాయించిన వారే ఉంటున్నారు. మిగతా 63 క్వార్టర్స్ కు తాళాలు వేసి ఉన్నాయి.

## తాళాలు వేసి ఉన్న క్వార్టర్స్ కు నోటీసులు

రామప్ప కాలనీలో తాళాలు వేసి ఉన్న సింగరేణి క్వార్టర్స్ కు సోమవారం సింగరేణి యాజమాన్యం నోటీసులను అంటించింది. పది రోజులలో తాళాలు వేసి ఉన్న సింగరేణి సంస్థ క్వార్టర్స్ ను సంస్థ కేటాయించిన సదరు ఉద్యోగులే ఉన్నట్లు నిరూపించుకోవాలని, లేని పక్షంలో సంస్థపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆ నోటీసులో సింగరేణి యాజమాన్యం తెలియజేసింది

## అక్షర దర్బార్ కథనాలతో కదిలిన యంత్రాంగం

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి యాజమాన్యం నివాస వసతి నిమిత్తం కేటాయించిన సింగరేణి క్వార్టర్లను కొందరు ఉద్యోగులు తాము అందులో నివాసం ఉండకుండా తోటి సింగరేణి ఉద్యోగులకు, సింగరేణియేతరులకు సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకు ఇచ్చారనే విషయంతో పాటు,భూపాలపల్లి ఏరియా నుండి బదిలీ అయిన సింగరేణి ఉద్యోగులు సైతం కొందరు ఇక్కడ సంస్థ తమకు కేటాయించిన క్వార్టర్స్ ను ఖాళీ చేసి సంస్థకు అప్పగించకుండా అద్దెకిచ్చిన విషయమై అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు వచ్చిన విషయము విధితమే. ఈ కథనాలపై భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించారు. ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకొని రెండు బృందాలను తనిఖీ కోసం నియమించి గత కొద్ది రోజులుగా తనిఖీ చేపిస్తున్నారు. ముందుగా ఏరియాలోని రామప్ప కాలనీలో (డబుల్ బెడ్ రూమ్) క్వార్టర్స్ ను తనిఖీలు పూర్తి పూర్తి చేయించారు

## పారదర్శకంగా ముందుకు సాగిన యంత్రాంగం

కొందరు సింగరేణి ఉద్యోగులు సంస్థ నిబంధనలకు విరుద్ధంగా క్వార్టర్స్ అద్దెకిచ్చిన విషయమై భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు పలువురి నుండి ఒత్తిడీలు వచ్చిన వేరవకుండా నిబద్ధతతో , పారదర్శకంగా తనిఖీలు జరిగే విధంగా నిరంతర పర్యవేక్షణ చేశారు. ఇదే కాకుండా వారికున్న మార్గాలలో క్షేత్రస్థాయి సమాచారాన్ని తెప్పించుకున్నారు. ఇలా రామప్ప కాలనీలో క్వార్టర్స్ తనిఖీని విజయవంతంగా పూర్తి చేయించారు. ముందుగా ప్రైవేటు వారికి అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులపై చర్యలకు యాజమాన్యం ఉపక్రమించింది ఇందులో భాగంగా వారు అద్దెకిచ్చిన క్వార్టర్స్ కు విద్యుత్తు, నీటి సరఫరాను నిలిపివేయించారు నోటీసులు కూడా అందించారు.

## మిగతా క్వార్టర్స్ లో కూడా తనిఖీలు

ఏరియాలోని మిగతా మిలీనియం ,ఫైటింక్లెయిన్ టి2, ఎంసి తదితర క్వార్టర్స్ సముదాయాలలో కూడా తనిఖీలు నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఒకటి రెండు రోజులలో పై సముదాయాలలో కూడా తనిఖీలు ప్రారంభము కానున్నాయి.

# ఆత్మరక్షణకు కరాటే దోహదం

### బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఆండ్రూ రాజేంద్రప్రసాద్ రెడ్డి

జాతీయ కరాటే పోటీల్లో బాలాజీ విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, నర్సంపేట : ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో దోహద పడుతుందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఆండ్రూ రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు పాల్గొని 54 పథకాలు సాధించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో రాజేంద్రప్రసాద్ రెడ్డి పాల్గొని విద్యార్థులు అభినందించారు. వివిధ విభాగాల్లో 20 గోల్డ్ మెడల్స్, 34 సిల్వర్ మెడల్స్ సాధించడం అభినందనీయమని కొనియాడారు. కరాటే మాస్టారు రచ్చ భవానీచంద్ ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమండ్ల రాజేంద్రప్రసాద్, ఎం.డీ రియాజుద్దీన్, క్రాంతి కుమార్, రామ్మూర్తి, యాకూబ్ రెడ్డి పాల్గొన్నారు.



కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులతో చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

# బీఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ నాయకులు

అక్షర దర్బార్,తొర్రూరు : బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. తొర్రూరు మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం పర్వతగిరిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీరు పట్ల అసంతృప్తితో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఉద్యమ నాయకులు వేల్పుల వెంకన్న, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి నర్రా జంపయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండీ.పాషా, అబ్బనాపూరి వీరాచారిలు తెలిపారు.



బొమ్మల కొలువులో పాల్గొన్న శారద బలరాం

# వైభవంగా బొమ్మల కొలువు

### హాజరైన సింగరేణి సిఎండి సతీమణి శారద

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియా సింగరేణి ఇల్లందు క్లబ్ లో సోమవారం లేడీస్ క్లబ్ బొమ్మల కొలువును వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండి బలరాం సతీమణి శారద బలరాం హాజరయ్యారు. బొమ్మల కొలువులో ప్రధానంగా స్వర్ణగిరి దేవాలయ నమూనా సీఎండి సతీమణి బాగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులను శారద బలరాం అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# ఆమ్దానిపై నజర్!

## తాజా పరిణామాలతో రవాణా శాఖలో కలకలం

- సంచలనం రేపిన డీటీసీ అరెస్టు, డీటీఓ సస్పెన్షన్
- ఈ నేపథ్యంలో తెరపైకి రూపాలపల్లి ఆమ్దాని వ్యవహారం
- ఆఫీసు, లారీల ఓనర్ల నుంచి కలెక్షన్ల దందాపై నిఘా విభాగాల ఆరా

అక్షరదర్బార్, వరంగల్ : అవినీతిలో బ్రేకులు లేకుండా దూసుకెళ్తున్న రవాణా శాఖలో ఇటీవలికాలంగా చోటు చేసుకున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాజాగా జరిగిన ఘటనలు శాఖలో కలకలం సృష్టించాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడనే ఆరోపణలతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కొద్ది రోజుల క్రితం వరంగల్ డిప్యూటీ కమిషనర్ ట్రాన్స్ పోర్ట్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లలో ఏకకాలంలో పిల్లలు సోదాలు జరపటం, ఆదాయానికి మించి ఆయన ఆస్తులు కలిగి ఉండటాన్ని గుర్తించటం, పుప్పాలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్న కేసులో రవాణా శాఖలో ఒక డీటీసీ స్థాయి అధికారి అరెస్టు కావటం, రిమాండ్ కు వెళ్ళటం సంచలనం కలిగించింది. ఇదే సమయంలో రవాణా శాఖ వరంగల్ జిల్లా అధికారి (డీటీఓ)గా పని చేసిన గంధం లక్ష్మిపై రెండు రోజుల క్రితం సస్పెన్షన్ వేటుపడింది. పలు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె సస్పెన్షన్ కు గురికావడం శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. లక్ష్మి స్థానంలో ఎంవీఐ శోభన్ బాబు ఇన్చార్జి డీటీఓగా బాధ్యతలు చేపట్టారు. డీటీసీ అరెస్టు తర్వాత హనుమకొండ జిల్లా డీటీఓగా కూడా సీనియర్ ఎంవీఐకి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ఈ వరస ఘటనల నేపథ్యంలో రవాణా శాఖలోని పలువురు అధికారుల తీరుపై ఆసక్తికర చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా రూపాలపల్లిగా ప్రచారంలో ఉన్న ఓ జిల్లాలో పనిచేస్తున్న అధికారి ఆమ్దాని వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. తాజాగా అందరి దృష్టి ఆయన తీరుపైనే కేంద్రీకృతమైంది. ఏసీబీకి సవాల్ విసురుతున్న రీతిలో సాగుతున్న ఆమ్దాని కలెక్షన్ దందాపై ఇటీవల 'అక్షరదర్బార్' పత్రికలో వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయినా ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ పనుకో రేటు ఫిక్స్ చేసి తన దారి రహదారి అనే రీతిలో వసూళ్లలో యమ స్పీడుగా దూసుకెళ్తున్నారు. ఎప్పుడు వచ్చానని కాదు, ఎంతోకాలంగా పనిచేస్తున్నానన్నది కాదు ఏ మేరకు అక్రమంగా ఆదాయం కూడబెట్టామనేది ముఖ్యమనే తరహాలో కలెక్షన్ మార్గాలను అన్వేషించి ఏసీబీకి చిక్కకుండా ఉండేలా టార్గెట్లను అధిగమిస్తున్నారు. తాను పనిచేస్తున్న ఆఫీసులో జనవరి ఒకటి నుంచి ఫైల్ రేట్లను అమాంతం పెంచేసిన ఆయన ఇసుక, ఇతర మెటీరియల్ రవాణా చేస్తున్న లారీల ఓనర్ల నుంచి నెల నెలా తాను పుచ్చుకునే మామూళ్లను కూడా పెంచినట్లు సమాచారం. ఒక్కో లారీ యజమాని నుంచి ప్రతి నెల రూ.4,500 చొప్పున ఇలా వందల కొన్ని వందల లారీల నుంచి ప్రతి నెల రూ. లక్షలు పొందుతున్నట్లు తెలిసింది. తన కలెక్షన్ లక్ష్యాన్ని అధిగమించేందుకు ఓ ప్రైవేటు సైన్యాన్ని నియమించుకున్న ఆమ్దాని ఆఫీసులో కూడా వసూళ్ల కోసం ఫైల్స్ పై కోడ్ వేసి కలెక్షన్ ఆదాయం సురక్షితంగా తనకు ముట్టజెప్పేందుకూ ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని అడ్డూ అదుపు లేకుండా తన తన వసూళ్ల దందా సాగిస్తున్నట్లు తెలిసింది. తాజా కొద్ది పరిణామాలతో రవాణా శాఖలో ఆమ్దాని తీరుపై సర్వత్రా చర్చ జరుగుతుంది. ముఖ్యంగా రవాణా శాఖలో తనకు పెద్దల ఆశీస్సులు, పొలిటికల్ హాండ్స్ ఉన్నాయి, తనని ఎవరేమి చేయలేరు అని ఆమ్దాని పలు సందర్భాల్లో చేసిన కామెంట్స్ కూడా చర్చనీయామయ్యాయి. ఆమ్దాని వ్యవహారంపై తాజాగా ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులకు అనేక ఫిర్యాదులు అందినట్లు సమాచారం. దీంతో నిఘా విభాగాల అధికారులు ప్రస్తుతం ఆమ్దాని వసూళ్ల దందాలపై దృష్టి సారించినట్లు తెలుస్తుంది.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

# నాణ్యతలో రాజీపడొద్దు

- ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సుందరంగా నిర్మించాలి
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ : ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మించాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, మెటీరియల్ ఏం వాడుతున్నారు, క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు, ఏ బ్రిక్స్ వాడుతున్నారు, తదితర వివరాలను హౌసింగ్ అధికారి రాజేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాంధన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్స్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడానికి గల కారణాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్స్ ను తిరిగి తీసుకువచ్చే విషయమై పరిశీలన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# రూ.2,223 కోట్లు..

- రైతు భరోసా నిధులు విడుదల
- రెండు ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో జమ

అక్షరదర్బర్, హైదరాబాద్: రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా స్కీమ్ నిధులను విడుదల చేసింది. విడతల వారీగా రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్న ప్ర భుత్వం తాజాగా రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు 2 వేల 223 కోట్ల నిధులు రిలీజ్ చేసింది. తొలి విడ తలో ఎకరంలోపు ఉన్న భూమికి రైతు భరోసా విడుదల చే సిన సంగతి తెలిసిందే. రెండు దశల్లో కలిపి ఇప్పటి వరకు మొత్తం 34 లక్షల 75 వేల 994 మంది రైతుల ఖాతాల్లో రై తు భరోసా నిధులు జమ అయ్యాయి. రైతు భరోసా నిధులు విడుదల కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ ఎన్నిక ల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

# కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తా

- మీ అందరికీ అండగా ఉంటా
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తా.. మీ అందరికీ అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూపాల పల్లి, గణపురం మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్య కర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి దడ పుట్టించాలని అన్నారు. అభ్యర్థి ఎంపిక మీ బాధ్యతే, వారిని గెలిపించే బాధ్యత మీదేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బైపాస్ రోడ్డును మంజూరు చేయిస్తే, ఈ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా విచారణ పేరిట మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ధ్వజమెత్తారు.




కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర


# స్క్రాప్ పేరుతో వాహనాల వేలం

- స్క్రాప్ చేయకుండానే వాహనాల తరలింపు

అక్షర దర్బార్,తొర్రూరు : తొర్రూరు ఎక్సైజ్ పరిధిలో అక్రమంగా గుడుంబా రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇటీవల 57 వాహనాలకు అధికారులు వేలం నిర్వహించారు. ఈ వేలంలో ప్రభుత్వానికి రూ.22 లక్షల వరకు ఆదాయం కూడా సమకూరింది. అయితే వేలం సమయంలో కొంత మంది వ్యాపారులు సిండికేట్ గా మారి వాహనాలను స్క్రాప్ కింద వేలంలో కొనుగోలు చేసి వెళ్లిపోయారు. అయితే స్క్రాప్ ద్వారా కొనుగోలు చేసిన వాహనాలను అధికారుల ఎదుట స్క్రాప్ చేసి తీసుకువెళ్లాల్సి ఉంటుంది. అయితే ఎలాంటి స్క్రాప్ చేయకుండానే వేలంలో కొనుగోలు చేసిన వాహనాలను తరలించడం చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి ఈ వాహనాలను పూర్తిగా పనికిరాని స్థితికి చేరుకున్నవిగా ప్రకటించి తగిన విధంగా స్క్రాప్ చేయాల్సి ఉండగా, స్క్రాప్ చేయకుండానే కొన్ని వాహనాలను తరలిస్తున్నట్లు సమాచారం. అధికారిక ప్రకటనల ప్రకారం పాత వాహనాలను నిబంధనల ప్రకారం వేలం వేసి స్క్రాప్ చేయాల్సి ఉంది. అయితే వాస్తవ పరిస్థితుల్లో కొన్ని వాహనాలు ఇంకా ఉపయోగించదగిన స్థితిలో ఉండగానే అవి బయటకు వెళ్లడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పారదర్శకంగానే కులగణన సర్వే

- కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదు
- సర్వేపై బీఆర్ఎస్ మాటలు సిగ్గుచేటు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని, కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడుతూ.. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేదని, ఇప్పుడు వారు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు వర్గాలుగా విడిపోయి గ్రామాల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.



# జిల్లాలో డిజిటల్ ఏరియల్ సర్వే..

- హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో డీఏఎస్
- పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్ : హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూసర్వే ప్రక్రియను కలెక్టర్ డా.సత్య శారద కాజీపేటలోని సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా 'నక్ష' పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తోందన్నారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేశారన్నారు. ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2-డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారని దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హైటెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి అక్షాంశాలు, రేఖాంశాలను నమోదు చేస్తారన్నారు. దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందని అన్నారు. హక్కుదారులు ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చునని మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ ఈ సర్వే కొనసాగుతుందని అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని, రేపటిలోగా సర్వే పూర్తి చేస్తారని వారం తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను అందజేస్తారన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# పాలకుర్తి జాతరకు విస్తృత ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బందులు కలగొద్దు
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

అక్షరదర్బార్, పాలకుర్తి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నుండి మార్చి 1 వరకు పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపడతామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు భక్తులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంచుతామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో ఆలయ ప్రాంగణ మందిరంలో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఎలక్షన్ కోడ్ దృష్టిలో ఉంచుకొని జాతరలో ప్రచారాల కోసం ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని ముందస్తుగా తెలియజేశారు. భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు తొర్రూరు, సూర్యాపేట, హనుమకొండ డిపోల నుండి అదనంగా సర్వీసులు వేయాలన్నారు. పోలీస్ శాఖ గుర్తించిన ఐదు పార్కింగ్ ప్రదేశాలలో ప్రైవేట్ వాహనాలను నిలపాలని అందుకు భక్తులు సహకరించాలన్నారు. ఉత్సవ నిర్వహణ అధికారులు ఈనెల 22వ తేదీన మరొకసారి సమావేశం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మహాశివరాత్రి జాతర ఉత్సవాల నిర్వహణ వాల్‌పోస్టర్ కలెక్టర్ ఆవిష్కరించారు. జాతర నిర్వహణ నోడల్ అధికారి ఆర్డీవో వెంకన్న, డీఆర్డీఓ వసంత, జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్ రావు, డీపీవో స్వరూ ప, పోలీస్, ఎక్సైజ్, దేవాదాయశాఖ అధికారులు, తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# 18 మంది అభ్యర్థులు 23 నామినేషన్లు

- నల్గొండ టీచర్ ఎమ్మెల్సీకి పోటాపోటీ
- నేటితో ముగిసిన నామినేషన్ల పర్వం.. రేపు పరిశీలన
- ఈనెల 27న పోలింగ్.. మార్చి 3న రిజల్ట్స్
- ఎన్నికలకు దూరంగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్..

అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల పర్వం నేటితో ముగిసింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఇవ్వాల సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. అత్యధికంగా కరీంనగర్ – నిజామాబాద్– ఆదిలాబాద్ – మెదక్ సెగ్మెంట్‌కు 51 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇక్కడి ఉపాధ్యాయ సెగ్మెంట్ నుంచి కేవలం ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇక నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి 18 మంది 23 సెట్ల నామినేషన్లు వేశారు. ఈ స్థానం నుంచి సీపీఐ మద్దతుతో పూల రవీందర్ బరిలోకి దిగారు. సీపీఎం మద్దతుతో సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీ చేస్తున్నారు. ఈ రెండు టీచర్ సెగ్మెంట్ల నుంచి కాంగ్రెస్ పోటీ చేయడం లేదు. అయితే కరీంనగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి ఆల్‌ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపింది. మొత్తంగా ఈ మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దూరంగా ఉంది. గులాబీ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించకపోగా, ఏ అభ్యర్థికి మద్దతు తెలపకపోవడం హాట్ టాపిక్‌గా మారింది.

## 27న పోలింగ్..

తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 3 నుంచి 10 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈ ఏడాది మార్చి 29వ తేదీన ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. అదే నెల 27న పోలింగ్ నిర్వహించి.. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు.

# మేమున్నాం..

- రంగరాజన్ కు సీఎం రేవంత్ పరామర్శ
- అర్చకుడిని కలిసి వివరాలు తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ

అక్షరదర్బార్, హైదరాబాద్: చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ దాడి ఘటనపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు ప్రముఖులు స్పందించారు. సీఎం స్వయంగా ఫోన్ చేసి రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ ఘటన గురించి ఆరా తీసిన సీఎం, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అర్చకులు రంగరాజన్‌ను పరామర్శించారు.

## ప్రధాన నిందితుడు సహా ఆరుగురి అరెస్ట్

రంగరాజన్‌పై దాడి కేసులో ఇప్పటి వరకు ఆరుగురుని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి సహా మిగతా ఐదుగురుని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వీర రాఘవరెడ్డి మణికొండలో ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరం.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915